# ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన టీడీపీ పార్లమెంటరీ సమావేశం

- పాల్గొన్న నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి
- వివిధ ప్రధాన అంశాలపై చర్చ



**నెల్లూరు రూరల్, జూలై 18, ప్రభాతవార్త** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేష్ , కింజారపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ నెల 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఏపీ ప్రయోజనాల కోసం అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొని సీఎం సూచనలు, సలహాలు తీసుకున్నారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెండింగ్ ప్రాజెక్టుల పరిష్కారం వంటి అంశాలపైనా సీఎం చర్చించారు. పార్లమెంటరీ పార్టీ నేత లావు కృష్ణదేవరాయలు, పలువురు లోక్‌సభ, రాజసభ సభ్యులు హాజరయ్యారు.

## స్వచ్ఛ ర్యాంకు ఇంజనీరింగ్ విభాగం పాత్ర అభినందనీయం
## కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్ జులై 18 ప్రభాతవార్త:** స్వచ్ఛ భారత్ మిషన్లో భాగంగా ప్రతి సంవత్సరం నిర్వహించే స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో భాగంగా 2024-25 వార్షిక సంవత్సరానికి గాను నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు, జాతీయ స్థాయిలో 37వ ర్యాంకు సాధించడంలో కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది పాత్ర అత్యంత అభినందనీయమని కమిషనర్ వై.ఓనందన్ ప్రశంసించారు. నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాల యంలోని కమిషనర్ ఛాంబర్లో కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు కమిషనర్‌ను శుక్రవారం కలుసుకుని పూలమొక్కల కుండీలను అందజేసి శుభాకాంక్షలను తెలియజేసారు. స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకు సాధనకు కృషి చేసిన ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఈ.ఈ రహంతు జానీ, డి.ఈలు ముజాహిదీన్, అనిల్, రఘురామ్, సుధేష్ణ, ప్రసాద్, ఎ.ఈ అర్చితతదితరులను కమిషనర్ శాలువాలతో సన్మానించిఅభినందించారు. నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మాధురి, హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ నరసింహారావు, పి ఎం యు సిబ్బంది, పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నఎమ్మెల్యే




**అల్లూరు, జులై 18 ప్రభాతవార్త:** అల్లూరు మండల పరిధిలోని డీఎస్ఆర్ కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో కావలి శాసనసభ్యులు దగుబాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ను ఉద్దేశించి శాసన సభ్యులు వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఏడాదిలోనె అమలు చేయడం జరిగిందని సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా నాయకులు కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత కల్పిస్తామని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని తెలిపారు. నెలలో మూడు రోజులు అల్లూరు మండల ప్రజలకు అందుబాటులో ఉంటాను అని అదేవిధంగా కావలి లోని నా కార్యాలయంలో ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి ఫోన్ ద్వారా ప్రజలు తెలియజేసిన సమస్యలు పరిష్కరించే విధంగా ప్రత్యేక యాప్‌ను తొందరలో ఏర్పాటు చేసి ప్రజలు తెలియజేసిన సమస్యలు సంబంధిత అధికారులతో మా సిబ్బంది మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని కార్యకర్తలకు తెలియజేశారు. పేద ప్రజలకు సేవలు అందించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అదేవిధంగా కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా నేనున్నానని భరోసాని నాయకులు కల్పించాలని తెలిపారు. పంచాయతీలు వారిగా నాయకులు కార్యకర్తలుతో శాసనసభ్యులు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెన్నా డెల్టా వైస్ చైర్మన్ బీద గిరిధర్. దేవి రెడ్డి దశరథరామిరెడ్డి. పలగాటి శ్రీనివాసులు రెడ్డి. సామంతుల పరంధామ రెడ్డి. మేడ కృష్ణారెడ్డి. సామంతుల కిరణ్ కుమార్ రెడ్డి. రేబాల శంకర్ రెడ్డి. ఊటు శ్రీకాంత్ రెడ్డి. ఏలూరు సుధాకర్ రెడ్డి. కలికి చంద్ర శేఖర్ రెడ్డి. నీలపు రెడ్డి హరీష్ కుమార్ రెడ్డి. బిట్రగుంట వెంకటేశ్వర్లు రెడ్డి. బిట్రగుంట వెంకట చైతన్య రెడ్డి. పొనక హర్షిత్ రెడ్డి. ఆట తిరుమల. ఆట మనోజ్. కాళహస్తి వెంకటేశ్వర్లు. రుద్రయ్య. ఎందేటి హరికృష్ణ. ఎస్కే ఇస్మాయిల్. నజీర్ భాష. ఖదీర్. కావాలి జగన్. రాజశేఖర్ బాబు, బండి శ్రీనివాసుల రెడ్డి. రామి శెట్టి కృష్ణ చైతన్య మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ఐవిఆర్ఎస్ పై జేసీ సమీక్ష



**నెల్లూరు కలెక్టరేట్, జులై18, ప్రభాత వార్త** జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో జిల్లా పౌర సరఫరాల కార్యాలయం వద్ద జాయింట్ కలెక్టర్ ,కార్తీక్ సిఎస్‌డిటిలు, జిల్లా గ్యాస్ ఏజెన్సీస్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐ వి ఆర్ ఎస్, తదుపరి అంశాలపై జేసీ చర్చించారు. గ్యాస్ డెలివరీ సమయంలో అదనపు చార్జీలు వేసిన వాళ్లపై చట్టపరమైన చర్యలు ఉంటాయని గ్యాస్ డీలర్లకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్. విజయ్ కుమార్, ఎస్ ఓ అంకయ్య, సీ ఎస్ డీ టీ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా జెడ్పీ సర్వసభ్య సమావేశం

- ముఖ్యఅతిథిగా మంత్రి ఆనం
- సభకు హాజరైన ఇద్దరు శాసనసభ్యులు కావ్య, కాకర్ల




**నెల్లూరు కలెక్టరేట్, జూలై 18, ప్రభాతవార్త** కేంద్ర ఆర్థిక సంఘ నిధులను నేరుగా పంచాయ తీలకే అందించి స్థానిక సంస్థలను బలోపేతం చేస్తున్న గొప్ప ప్రభుత్వం తమదని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి హాజరు కాగా, శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, నెలవల విజయశ్రీ , జిల్లా కలెక్టర్ ఆనంద్, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీన హాజరయ్యారు. దివంగత మాజీ జెడ్పీ చైర్మన్ బాలచెన్నయ్య కు సంతాపంతో ప్రారంభమైన సభ రాష్ట్ర విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టడమే కాకుండా, తల్లికి వందనం పథకాన్ని అద్భుతంగా అమలు చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను అభినందిస్తూ కావలి ఎంఎల్ ఎ కృష్ణారెడ్డి ప్రతిపాదించిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడంతో సభ ముగిసింది.

**- ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ** జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల సమస్యలపై జడ్పిటిసి సభ్యులు అర్థవంతమైన రీతిలో చర్చించడం సంతోషకరమన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల సభ్యులకు గౌరవం, విలువ ఇచ్చే ప్రభుత్వమని, వారికి గౌరవ వేతనం మంజూరులో జరుగుతున్న జాప్యం సహించరానిదని వెంటనే జిల్లా పరిషత్ అధికారులు సమన్వయంతో కృషిచేసి గౌరవ వేతనాన్ని మంజూరు చేయాలన్నారు. స్థానిక సంస్థల నిధులను వాడుకునే స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదని తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని అసంపూర్తిగా ఉన్న సచివాలయ భవన నిర్మాణాలను పూర్తిచేసి సచివాలయ వ్యవస్థను పురోగతిలోకి తీసుకువస్తామన్నారు. అలాగే గత ప్రభుత్వ నిర్వాకంతో మూలనపడిన జల్ జీవన్ మిషన్ పనులను పూర్తి చేసి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లోని 4 లక్షల కుటుంబాలకు మంచినీటి వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు. అదేవిధంగా తల్లికి వందనం పథకాన్ని అమలు చేసి జిల్లాలోని 3,74,345 మందికి లబ్ధి చేకూర్చామన్నారు. త్వరలోనే రైతు భరోసా, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం తదితర పథకాలను అమలు చేస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. అదేవిధంగా పీఎం సూర్య ఘర్ యోజన పథకం ద్వారా ప్రతి నియోజకవర్గానికి పదివేల సౌర విద్యుత్ కనెక్షన్ లను అందిస్తున్నామని, ఎస్సీ ఎస్టీలకు 100 శాతం సబ్సిడీ లభించే ఈ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని మెట్ట ప్రాంతంలో సాంకేతిక విద్యాభివృద్ధికి ఆత్మకూరులో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

**- కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన తల్లికి వందనం పథకానికి సంబంధించిన మండల స్థాయి వివరాలను పొందుపరచకపోవడం భావ్యం కాదన్నారు. అదేవిధంగా కావలి జడ్పీ ఉన్నత పాఠశాలకి చెందిన 9 ఎకరాల భూమిలో 2 ఎకరాల్లో 174 పేద కుటుంబాలు నివసిస్తున్నప్పటికీ వారికి ఇంటి పట్టాలు లేవని సభ దృష్టికి తేగా, భూబదలాయింపుకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా మంత్రి అధికారులను ఆదేశించారు. అలాగే 275 మంది విద్యార్థినులు ఉన్న కావలి కేజీబీవీ స్కూలులో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అదేవిధంగా కొత్త విద్యుత్ మీటర్లు బిగించినందువల్ల కరెంట్ బిల్లులు పెరిగాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. గ్రామాల్లో సైతం త్రీ ఫేజ్ విద్యుత్ ఇస్తున్న ప్రస్తుత తరుణంలో విద్యుత్ లైన్లను పెరుగుపరచాలని సూచించారు.

**- ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మాట్లాడుతూ** గత ప్రభుత్వ అమ్మ ఒడి పథకం ప్రస్తుత తల్లికి వందనం పథకం సమానం కాదని, గతంలో కేవలం ఒక బిడ్డకు మాత్రమే అమలు చేస్తే, ప్రస్తుతం కుటుంబంలో చదువుకుంటున్న పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికీ ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని, అందుకే ..బోత్ ఆర్ నాట్ సేమ్ అని అన్నారు.

**- జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ** కారుణ్య నియామకాలకు సంబంధించి స్థానిక సంస్థల్లో పనిచేసి మరణించిన వారి కుటుంబ సభ్యులకు స్థానిక సంస్థల్లో మాత్రమే ఉద్యోగ కల్పన జరుగుతుందన్నారు. అదే సమయంలో ఇతర శాఖల్లో పనిచేస్తూ మరణించిన కుటుంబ సభ్యులకు మరేతర శాఖల్లో ఉద్యోగ కల్పనకు అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో మోహన్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఐటిఐ కళాశాల బిల్డింగ్‌లను పరిశీలించిన మంత్రి ఆనం

## మంత్రికి ఘన స్వాగతం పలికిన లగడపాటి రామలక్ష్మమ్మ



**సంగం జులై 18 ప్రభాతవార్త** సంగం మండలంలోని అమరపనాయుడు కండ్రికలో ల్యాంకో ఫౌండేషన్ వృద్ధాశ్రమం వద్ద ప్రభుత్వ ఐటి కళాశాల బిల్డింగ్‌లను దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనరాయణరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా లగడపాటి రామలక్ష్మమ్మ మంత్రి ఆనంకు ఘన స్వాగతం పలికారు. మొదటగా లగడపాటి వెంకట రామానాయుడు విగ్రహానికి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. మంత్రి ఐటిఐ బిల్డింగ్ స్థితిగతులపై అధికారులతో చర్చించారు. త్వరితగతిన పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు బిల్డింగ్‌లను అప్పగించిన లగడపాటి ఫౌండేషన్ నిర్వాహకులకు ప్రభుత్వం తరపున మా ఐటిఐ విద్యార్థుల తరపున మంత్రి ఆనం రామానారాయణరెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ ఐటిఐకి అవసరమైన భవనాలను ఇచ్చేందుకు లగడపాటి కుటుంబసభ్యులు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. లగడపాటి కుటుంబసభ్యుల పెద్దాయిన లగడపాటి వెంకట రామానాయుడు పేరుతో ఇక్కడ ఐటిఐను స్థాపిస్తామని అన్నారు. సంగం ఐటిఐని లగడపాటి వెంకట రామానాయుడు ప్రభుత్వ ఐటిఐ కళాశాలగా పేరు మారుస్తు ప్రభుత్వం జిఒ 239 విడుదల చేసింది. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆమోదం తెలిపినట్లు ఆయన వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనే సంగం ఐటిఐ కళాశాలను సంగంకి తీసుకొని వస్తామని అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న బిడ్డలకి మంచి విద్యాలయం ఉండాలనే ఉద్దేశంతో ఆనాడు అందరం కలిసి చేసిన ప్రయత్నం ఈ ఐటిఐ అని అన్నారు. గడిచిన ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్న చేయలేని పరిస్థిలో అప్పటి ప్రజా ప్రతినిదులు ఉండిపోయారని విమర్శించారు. ఐటిఐ ఏర్పాటుతో సంగం మండలం కేంద్రంలో ఒ మంచి విద్యాలయం ఏర్పడి స్కిల్ డెవలప్‌మెంట్‌కి అవకాశంఉంటుందనిఅన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డిఒపావనీ, టిడిపినాయకులు తాళ్లూరు గిరినాయుడు, రవీంద్రరెడ్డి మండలపార్టీ అద్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి, తహసిల్దారు సోమ్లానాయక్,నీటి సంఘం అద్యక్షులు సూరా శ్రీనివాసులురెడ్డి, సొసైటీ అద్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస్ యాదవ్,కర్నాటి రవీంద్రరెడ్డి, కోటు రమణా రెడ్డి, గునుపూడి గిరి, మర్రిపాడునాయకులు జనార్ధన్‌రెడ్డి,సంగంనాయకులు కాకు మదు, అన్నారెడ్డిపాళెం నాయకులు మెట్టు విజయకృష్ణారెడ్డి, జెం డాద్భినాయకులు వేణుబాలు, పర్వతా వెంకట రత్నం , అత్తిపాటి కృష్ణయ్య,నెల్లూరు పెంచలయ్య ,కిషోర్,దువ్వూరు నాయకులు దయాకర్‌గౌడ్, చెన్నూరు మోహన్‌రెడ్డి, బండా హరికిషోర్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు



## జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించిన జెసి కార్తీక్



**నెల్లూరు కలెక్టరేట్, జులై 18, ప్రభాతవార్త** శుక్రవారం నెల్లూరు రేబాల వారి వీధిలో ఉన్న జిల్లా గ్రంథాలయంలో జాయింట్ కలె క్టర్ గ్రంథాలయ చైర్మన్ కార్తిక్ సం దర్శించారు. ఈ మేరకు గ్రం థాల య సిబ్బందితో పలు సమస్యలపై చర్చించారు. గ్రంథాల యాభివృద్ధి, గ్రంథాలయం భవన మరమ్మత్తులకు చర్యలు తీసుకోవాలని కార్తీక్ సూచించారు తదుపరి గ్రంథాలయ సమా వేశానికి అజెండాతో సమావేశం నిర్వహించాలని కార్తీక్ తెలిపారు. గ్రంథాలయ సెక్రటరీ, కుమార్ రాజా, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మొగిలి కల్లయ్య



**కావలిరూరల్, జులై18 ప్రభాతవార్త** జాతీయ తెలుగుదేశంపార్టీ ప్రధానకార్యదర్శి, సమాచార, సాంకేతిక పరిజ్ఞానం ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ , విద్యాశాఖామంత్రి నారా లోకేష్ బాబును కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవ్సత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి మొగిలి కల్లయ్య లోకేష్‌బాబును మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందచే శారు. అనంతరం పలు విషయాలపై చర్చించడం జరిగింది.



## చేజర్ల డిప్యూటి ఎంపిడిఒగా అమర్



**చేజర్ల జులై 18 ప్రభాతవార్త :** చేజర్ల మండల డిప్యూటి ఎంపిడిఒగా జి.అమర్ శుక్రవారం ఎంపిఒ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా కొడవలూరు మండల ఎంపిడిఒ కార్యాలయంలో సీనియర్ సహాయకుడుగా విధులు నిర్వహిస్తుసాధారణ బదలీలో పదోన్నతిపై చేజర్ల మండలానికి విచ్చేశారు. ఆయనకు కార్యాలయం సిబ్బంది స్వాగతం పలికారు.విధుల పట్ల అంకిత భావంతో పనిచేస్తేనని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

## మోడల్ స్కూల్ నందు 150 మొక్కలు నాటిన సంయుక్త సేవాసంస్థ



**కావలిరూరల్, జులై18 ప్రభాతవార్త :** కావలి పట్టణానికి చెందిన సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో సంయుక్త సేవాసంస్థ సభ్యురాలు వృత్తిరీత్యా విదేశాలలో ఉంటున్న కావలి పట్టణ నివాసులు యన్ఆర్ఐ నీలిమ సహకారంతో కలిగిరిలోని ఎపి మోడల్ స్కూల్ నందు ఒకేరోజులో శుక్రవారం 150 మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలిగిరి సిఐ వెంకటనారాయణ, ఎంఈఓ సురేష్‌లు పాల్గొని మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ కోసం సంయుక్త సేవాసంస్థ కలిగిరి మోడల్ స్కూల్ నందు 150 మొక్కలు నాటడం గొప్ప విషయమని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు తమకెంతో సంతోషంగా ఉందని తెలియచేశారు. సంయుక్త సేవాసంస్థ స్థాపించిన ఆటోడ్రైవర్ గంగపట్నం సురేంద్ర చేస్తున్న సేవలను అభినందించడం జరిగింది. సంస్థలకు అవసరమైతే తమయొక్క సహాయ, సహకారాలు అందచేస్తామని తెలియచేశారు. ఎపి మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో నాటేందుకు మొక్కలు కావాలని సంయుక్త సేవాసంస్థను సంప్రదించిన వెంటనే 150 మొక్కలు నాటడం తమకెంతో సంతోషంగా ఉందని తెలియచేశారు. ఈ సందర్భంగా సంస్థకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఉమాశంకర్, సంస్థ సభ్యులు ఎం.చంద్రశేఖర్, మేడమ్ పెంచలనరసింహారెడ్డి, షేక్.మంజాన్‌బి, టిడిపి మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, సర్పంచ్ వెంకటసుబ్బయ్య, ఎన్ఎంసి ఛైర్మన్ కొండారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటారు.

## రవీంద్ర భారతిలో చట్టాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**- ముఖ్యఅతిథిగా టూటౌన్ ఎస్ఐ రెహమాన్**




**నెల్లూరు కలెక్టరేట్, జూలై 18, ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలోని నవాబుపేట రవీంద్ర భారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు విద్యార్థులకు ఎస్పీ కృష్ణ కాంత్ డిఎస్పి సింధు ప్రియా సీఐ జి వేణుగోపాల్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఎస్సై రెహమాన్ చట్టాలపై అవగాహన సమాజంలో జరుగుతున్నటువంటి సైబర్ నేరాలు క్రికెట్ బెట్టింగ్లు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఇన్వెస్టిట్యూడ్ సెరిమని వేర్ విల్ ది లీడర్షిప్ క్వాలిటీస్ టు ద స్టూడెంట్స్ పెంపొందే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెల్ ఫోన్ వాడకాలు తగ్గించి చక్కగా చదువుకోవాలని అలాగే ఫోన్లలో వచ్చే లింకులను ఓపెన్ చేయరాదని చెడు స్నేహాలకు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని మీకు ఏమైనా ఇబ్బంది కలిగితే 112 నెంబర్‌కి ఫోన్ చేయాలని కోట్ల రూపాయల కంటే విలువైనది ఒక చదివేనని కావున ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని స్కూల్‌లకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకోరావాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ శ్రీహరి స్కూలు ప్రిన్సిపాల్ నిరూపమా డీన్ శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా సాగుతున్న డెంగ్యూ నివారణ మాసోత్సవాలు



**నెల్లూరు, జులై 18, ప్రభాతవార్త -వైద్యం :** నెల్లూరు జనార్ధన్‌రెడ్డి కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెంకటేశ్వ రపురంలో అసిస్టెంట్ మలేరియా నివారణ అధికారి యు.నాగార్జునరావు నేతృత్వంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంతో పాటు, డెంగ్యూ నివారణ పై అవగాహన కల్పించారు. వెంకటేశ్వరపురం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు



డెంగ్యూ మాసోత్సవాలను పురష్కరించుకుని డెంగ్యూ వ్యాధిప అవగాహన కల్పించారు. అనంతరం వైద్యా ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు స్థానిక ప్రజలను కలుపుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ అనంతరం ఫ్రైడే డ్రైడే లో భాగంగా ఇంటింటి సర్వే చేపట్టారు. వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. జ్వరం వచ్చినప్పుడే గుర్తించి పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధి నిర్ధారణ కాగానే తగిన చికిత్స పొందడంతో ఉపశమనం కలుగుతుందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, నెల్లూరు అర్బన్ సబ్ యూనిట్ అధికారులు శాంసన్ బాబు, ఎస్‌సీహెచ్ రామారావు, హెల్త్ అసిస్టెంట్ దొరబాబు, వార్డు హెల్త్ సెక్రటరీ, సీవో, ఆశాలు పాల్గొన్నారు.

## అవగాహనతో క్యాన్సర్ నివారించవచ్చు నిర్మల్ కుమార్




**నెల్లూరు రూరల్, జూలై 18, ప్రభాతవార్త :** క్యాన్సర్ బాధ్యతలకు భరోసాగా డాక్టర్ టైటెస్ నిర్మల్ కుమార్ తన వంతు కృషి క్యాన్సర్‌తో బాధపడుతున్న వారికి మనోధయాన్ని పెంపొందించేందుకు ఆయన నెరలేని కృషి చేస్తున్నారు. అవగాహనతో క్యాన్సర్ వ్యాధిని నిర్మూలించవచ్చని అబైడింగ్ హోప్ ట్రస్ట్ డైరెక్టర్ డాక్టర్ నిర్మల్ కుమార్ అన్నారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన ఈ కాలంలో క్యాన్సర్ వ్యాధి గురించి భయపడరాదన్నారు. సరేనా సమయానికి మందులు తీసుకొని న్యూట్రిషన్ ఫుడ్ తీసుకుంటే క్యాన్సర్‌ని నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. భయం ఆందోళన పడరాదని ఆయన క్యాన్సర్ బాధితులకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వం అవసరమైన మందులు ఇస్తున్న న్యూట్రిషన్ ఫుడ్ లేక ఇబ్బంది పడుతున్నారని అది గమనించిన తమ సంస్థ రెండు సంవత్సరాల నుంచి ఒక్కొక్కరికి నెలకు 1500 రూపాయల విలువైన న్యూట్రిషన్ ఫుడ్ పాకెట్లు అందజేస్తున్నామని అన్నారు. సరైన మందులు సమయానికి న్యూట్రిషన్ ఫుడ్ తీసుకుంటే ప్రాణభయం ఉండదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్, సిడబ్ల్యూ సి ఛైర్మన్ మాధవి జర్నలిస్ట్ జయప్రకాష్, సిస్టర్ రమా, సిస్టర్ జయ, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు. అందరికీ న్యూట్రిషన్ ఫుడ్ పాకెట్లు అందించారు.

## మండల పంచాయతీ కార్యదర్శుల కమిటీ



**వింజమూరు, జులై 18, ప్రభాతవార్త :** వింజమూరు మండల పరిషత్ కార్యాల యం సమావేశ మందిరంలో శుక్రవారం మండల పంచాయతీ కార్యదర్శుల సంఘ ం సమావేశం మండల డిప్యూటీ ఎంపీడీఓ గోపి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ కే.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను సమర్ధవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి విధులు బాధ్యతలు తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టి తగిన అంశాల గురించి వివరించారు. గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ రాజ్ వ్యవస్థ చాలా కీలకమైనందున కార్యదర్శులు ప్రముఖ పాత్ర వహించాల్సి ఉంటుందని అన్నారు. అనంతరం మండల పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గ కమిటీ ఎంపిక జరిగింది. ఇందులో మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షురాలుగా ఎం.విజయమ్మ, ఉపాధ్యక్షురాలుగా మేడగం సందీప్, పి.పెంచలయ్య, ప్రధాన కార్యదర్శిగా కే.శేఖర్, కోశాధికారిగా టి.భారతి ఎంపికయ్యారు.

## శాకాంబరి అలంకరణలో అల్లూరు కన్యకా పరమేశ్వరి



**అల్లూరు,జులై 18 ప్రభాతవార్త:** అల్లూరులో వెలిసి ఉన్న కన్యకా పరమేశ్వరి అమ్మవారు శుక్రవారం శాకాంబరి అలంకారణ లో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు నాగార్జున స్వామి అమ్మవారికి ఉదయాన్నే ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వ హించారు. అనంతరం సాయంత్ర వేళ కన్యకా పరమేశ్వరి అమ్మవారు శాకాంబరి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధురాలు మృతి

**కావలిరూరల్, జులై18 ప్రభాతవార్త :** గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధురాలు మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామానికి చెందిన కందిపాటి శేషమ్మ(84) ఒంగోలులో బంధువుల పెద్దకర్మ ఉన్నందున అక్కడకు వెళ్లుటకు ఇంటినుండి బయలుదేరి ముసునూరు టోల్‌ప్లాజా వద్ద ఏదో ఒక వాహనంలో కావలికి వెళ్లి అక్కడనుండి ఒంగోలుకు పోవడానికి కావలికి వెళుతూ మార్గమధ్యలో కావలి వైపుకు పోవు రోడ్డుపై సాంబశివాపురం క్రాస్‌రోడ్డు వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని కందిపాటి శేషమ్మకు బలమైన గాయాలై అక్కడికక్కడికే మృతిచెందడం జరిగింది. మృతురాలి కుమార్తె బత్తల రమాదేవి కావలి రూరల్ పోలీసుస్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగింది. కావలి రూరల్ ఎస్ఐ తిరుమలరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కేజీబీవి స్కూలులో మౌళిక వసతులు కల్పించండి

## ..జడ్‌పి సమావేశంలో కావలి ఎమ్మెల్యే



**నెల్లూరు కలెక్టరేట్, జూలై18ప్రభాతవార్త :** 275 మంది విద్యార్థులు వునన కావలి కేజీబీవి స్కూలులో మౌళిక వసతులు కల్పించాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణా రెడ్డి కోరారు. శుక్రవారం నెల్లూరు జరిగిన జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో ఆయన పాల్గొని నియోజకవర్గంలోని పలు సమస్యలను ప్రస్తావించారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గోన్న ఈసమావేశంలో ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి ప్రతిపాధించిన రాష్టవిద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టడమే కాకుండా తల్లికి వందనం పథకాన్ని అద్భుతంగా అమలు చేసిన రాష్ట విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌ను అభినందిస్తూ చేసిన తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా అమోదించింది.రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన తల్లికి వందనం పథకానికి సంబంధించిన వివరాలను మండల స్థాయి వివరాలను పోందుపరచకపోవడం భావ్యం కాదన్నారు. కావలి జెడ్పీ ఉన్నత పాఠశాలకి చెందిన 9 ఎకరాల భూమిలో2 ఎకరాల్లో 174 పేద కుటుంబాలు నివసిస్తున్నప్పటికి వారికి ఇంటి పట్టాలు లేవని సభ దృష్టికి తేగా, భూబదలాయింపుకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి ఆనం అధికారులను ఆదేశించారు. కోత్త విద్యుత్ మీటర్ల బిగించినందున కరెంట్ బిల్లులు పెరిగాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. గ్రామాల్లో సైతం త్రీ పేజ్ విద్యుత్ ఇస్తున్న ప్రస్తుత తరుణంలో విద్యుత్ లైన్లను మెరుగుపరచాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర, ఉదయగిరి,సూళ్ళూరుపేట ఎమ్మేల్యేలు కాకర్ల సురేష్,నెలవల విజయశ్రీ, శాసన మండలి సభ్యుడు బల్లి కళ్యాణ్ చక్రవర్తి,జిల్లాలోని వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గోన్నారు.

## డిఎస్‌పీ శ్రీధర్‌ను సత్కరించిన రెడ్ క్రాస్ బృందం



**కావలి రూరల్,జూలై18ప్రభాతవార్త :** కావలి సబ్ డివిజన్ పోలీసు అధికారి శ్రీధర్‌ను కావలి రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు శుక్రవారం కలిసి జ్ఞాపిక, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కావలి సబ్ డివిజన్ పరిధిలో అనేక రక్తధాన శిబిరాలను నిర్వహించి తమ రక్త కేంద్రంకు అండగా నిలుస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా తలెసిమియా డే కేర్ సెంటర్ మెడికల్ ఆపిసర్ డాక్టర్ పాముూరు శ్రీధర్ గత అరు నెలలుగా తలసేమియా భాదిత చిన్నారులకు అందిస్తున్న సేవలను వివరించారు. ప్రతి చిన్నారికి రెండు లేదా మూడు వారాలకు ఒకసారి ఉచితంగా రక్తం ఎక్కించడంతో పాటు, మందులు, పౌష్టికాహారం దాతల సహకారంతో అందిస్తున్నామన్నారు. కావలి పట్టణంలోని వైద్యులు, వారికి కావలిసిన స్కాన్, ఇతర పరిక్షలను ఉచితంగాచేస్తున్నరని తెలిపారు. తాము నిర్వహిస్తున్న తలసేమియాను సందర్శించి భాదిత చిన్నారులకు అండగా నిలవాలని కోరారు. డిఎస్పీ శ్రీధర్ స్పందిస్తూ స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్న రెడ్ క్రాస్‌కు తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఛైర్మన్ డి. రవిప్రకాష్, వైస్ ఛైర్మన్ కె. హరినారప రెడ్డి, కోశాధికారి అరికట్ల మధుసూధన్ రావు, పాలకమండలి సభ్యులు ఓరుగంటి వెంకటేశ్వర్లు, జనిగర్ల మనోహర్ ,గోట్టిపాటి మనోరమ, తలసేమియా డే కేర్ సెంటర్ సబ్ కమిటీ సభ్యులు కల్లయ్య తదితరులున్నారు.

## ఏయంసీ ఛైర్మన్ పోతుగంటి అలేఖ్యకు సత్కారం



**కావలి రూరల్,జూలై18ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురా లు,కావలి మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్ పోతుగంటి అలేఖ్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట ప్రభుత్వం కావలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా నియమించడంతో గ్రంధి కుటుంబంలో ఒక దశాబ్దం పైన గురువు శిష్యులు బంధం కలిగి ,గ్రంది యానాధి శెట్టితో చివరి వరకు నడిచిన నోటి ప్రసాద్ రెడ్డి శుక్రవారం అలేఖ్యను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త మాలకోండా రెడ్డి తదితరులున్నారు.

## కావలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా పోతుగంటి అలేఖ్య

**..ఎమ్మెల్యే ఔదార్యంతో అర్యవైశ్య ముద్దు బిడ్డకు అగ్రతాంబూళం**



**కావలి రూరల్,జూలై18ప్రభాతవార్త :** కావలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా పోతుగంటి అలేఖ్య నియమితులైనారు. గురువారం రాత్రి ఈ మేరకు ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రకటన వెలువడగానే కావలి అర్యవైశ్య నాయకులు, కార్యకర్తలలో ఆనందోత్సహాలు ఎగిసిపడ్డాయి. ప్రకటన వచ్చిన వెంటనే పోతుగంటి అలేఖ్య,శ్రీకాంత్ దంపతులు ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణా రెడ్డిని కలసి ప్రత్యేకంగా శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు గుత్తికోండ కిశోర్ బాబు, డా.పాదర్తి నాగరాజు, ఒరుగంటి రామకృష్ణ, ఒరుగంటి సురేష్, గునుపూడి గిరీష్, రైస్ కిశోర్, ఒరుగంటి రవి, వేమర రమేష్, చెన్న కోండల రావు, గాధం శెట్టి మధు, పబ్బిశెట్టి బాల, రమణ, తదితరులున్నారు.

## బడుగుబలహీన వర్గాల అభ్యున్నతే తెదేపా ధ్యేయం-ఎమ్మెల్యే ఇంటూరి

## చుండిలో సుపరిపాలనలో తొలి ఏడాది కార్యక్రమం



**వలేటివారిపాలెం జూలై 18, ప్రభాతవార్త :** బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి తెదేపా అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యమని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.మారుమూల గ్రామాల్లో అట్టడుగున ఉన్న బీసీలు సైతం ఆర్దికాభివృద్దివైపు పయని స్తుండడమేనని ఇందుకు నిదర్శనమ న్నారు. శుకృవారం మండలంలోని చుండిలో 'సుపరిపా లనలో తొలి ఏడాది' అనే కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన చుండికి విచ్చేశారు.ఈ సందర్భంగా గ్రామ నాయకులు ఆయనను ఘనంగా స్వాగతించారు.తొలుత చుండి అంకమ్మతల్లి దేవాలయంలో పూజలు చేశారు. అనంతరం ఆయన ఉత్తరగడ్డ,దక్షిణగడ్డ, చొప్పరపాలెం తదితర ప్రాంతాలలో ఇంటింటికి తిరిగి సుపరిపాలన జరుగుతున్న తీరుతెన్నులను ప్రజలకు వివరించారు.ప్రభుత్వ పధకాలైన పించను,గ్యాస్ కనెక్షన్,తల్లికివందనం తదితర పధకాలు అమలవుతున్న తీరుతెన్నులను ప్రజలను అడిగి తెలుసుకోవాలనాన్నరు.పేదరికం లేని సమాజమే చంద్రబాబు ఆశయమ న్నారు.అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందించడమే ఆయన ధ్యేయమన్నారు.చంద్రబాబు సమర్ధనా యకత్వం ఈ రాష్టంతోపాటు దేశానికి అవసరమన్నారు.తెదేపా అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహంతో కలిసి ఇంటింటికి తిరిగారు.అధికారం చేపట్టిన తొలి ఏడాదిలో కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్ర˘బాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి సంక్షేమము పరుగులు తీస్తుందన్నారు.ఆగస్టునుంచి మహి ళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.వివరించారు.ఇందుకు సంబందించిన కరపత్రా లను పంపిణీ చేశారు.ఆర్దిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న రాష్టాన్ని ప్రగతిపధంలో నడిపించెందుకు ముఖ్య మంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు వివరించారు.ఆయన స్పూర్తితో కందుకూరు నియోజవర్గాన్ని అభివృ ద్దివైపు నడిపిస్తున్నట్లు తెలిపారు. జగన్ తన ఐదేళ్లపాలనలో ప్రజలు రౌడీయిజం,గుండాయిజంతో విసిగివే సారినట్లు తెలిపారు.దీంతో ప్రజలు కూటమిప్రభుత్వానికి బ్రహరథం పట్టారని తెలిపారు.ప్రజల అభీష్టం మేరకు సుపరిపాలన అందిస్తున్నట్లు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో మాలకొండ మాజీ ఛైర్మన్ చెరు వుపల్లి మాల్యాద్రి,కాకుమాని హర్ష, గ్రామ తెదేపా అధ్యక్షుడు చొప్పర రాఘవులు,తెదేపానేతలు చెరువుపల్లి సాంబయ్య, కామినేని వీరయ్య, కామినేని అశోక్,చొప్పర వీరబ్రహ్మయ్య,చిన బ్రహ్మయ్య, ఇన్నమూరి కిష్టయ్య తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా తెదేపా నేతలు ఆయనకు చుండిలో ఘనంగా సన్మానించారు.

## పోలినేనిపాలెం సచివాలయం ఆకస్మిక తనిఖీ



**వలేటివారిపాలెం జూలై 18 ప్రభాతవార్త :** దారిద్ర్యరేఖన దిగువన గల నిరుపేద కుటుంబాల అభివృద్ధికి చేయూత నివ్వాలని స్దానిక ఎంపీడీవో కె.నరేంద్రదేవ్ సూచించారు.ప్రభుత్వం నిర్వహించే పీ4 (పబ్లిక్, ప్రైవేటు, పీపుల్స్, పార్టనర్స్ షిప్) కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు .పీ4 కి అర్హులకు అన్ని విదాల అండగా ఉండాలని, ప్రధాన ంగా అభి వృద్ధికి అవగాహన కలిగించా లని సూచిం చారు.ఆయన సిబ్బంది పనితీరును కార్యదర్శి వెంకటేశ్వర్లును అడిగి తెలుసు కున్నారు.హాజరు పట్టీని సిబ్బందితో పోల్చిచూశారు.విధినిర్వహణలోచిత్తశుద్ధి అంకితభావం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## కండలేరులో 29.294 టీయంసీల నీటిమట్టం



**కండలేరుడ్యాం(రాపూరు),జూలై18ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జళాశయంలో శుక్రవారం ఉదయం నాటికి జళాశయంలో 29.294 టీయంసీల నిటిమట్టం నమెదు అయినట్లు కండలేరు ఎఇ తిరుమలయ్య తెలిపారు. జళాశయం నుండి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 2060 క్యూసెక్కులు, లో లేవల్ స్యూయిస్ ద్వారా 100 క్యూసెక్కులు, చోప్పున మొత్తం 2160 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## అక్రమ సంభందానికి అడ్డుగా వున్నాడనే శ్రీనయ్య హత్య

**.,రాపూరు సిఐ వెల్లడి**



**రాపూరు,జూలై18ప్రభాతవార్త :** తమ అక్రమ సంభందానికి అడ్డుగా వున్నాడనే అక్కసుతోనే రాపూరు అరుంధతీయ వాడకు చెందిన లేబాకు శ్రీనయ్యను ఆయన భార్య, ప్రియుడు కలసి హత్య చేసినట్లు రాపూరు సర్కిల్ ఇనస్పెక్టర్ ఎన్.సత్యనారాయణ తెలిపారు. బుదవారం రాత్రి రాపూరు అరుంధీయ వాడలో జరిగిన శ్రీనయ్య హత్యకేసుకు సంబందించిన వివరాలను శుక్రవారం సిఐ విలేఖర్ల సమావేశంలో వెల్లడించారు. శ్రీనయ్య బార్య ధనమ్మకు పంగిలి గ్రామానికి చెందిన కూనిపోగు కళ్యాణ్‌తో అక్రమ సంబందం వుందన్నారు. వీరి సంబందానికి భర్త శ్రీనయ్య అడ్డువున్నాడనే అక్కసుతో రాత్రి మద్యం తాగి నిదురిస్తున్న శ్రీనయ్యను భార్య ధనమ్మ, ప్రియుడు కళ్యాణ్‌లు కాళ్ళు చేతులు కట్టివేసి మెడకి ఆటో గేర్ వైర్ బిగించి చంపి వేసినట్లు తెలిపారు. ఉదయం బార్య ఎమి తెలియనట్లు తన భర్త తాగి కిందపడి చనిపోయినట్లు చెప్పిందన్నారు. అయితే బందువలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా ఎస్పీ జి.క్రిష్ణకాంత్ ఆదేశాలతో ఆత్మకూరు డిఎస్పీ కె. వెణుగోపాల్ పర్యవేక్షణలో రాపూరు సిఐ ఎన్.సత్యనారాయణ రాపూరు,కండలేరు ఎస్ఐలు వెంకట రాజేష్, డి.రామకృష్ణలు రెండు బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టగా శుక్రవారం సాయంత్రం రాపూరు గూడూరు రోడ్డు వద్ద వున్న క్రిష్ణ మందిరం వద్ద నిందితులను గుర్తించి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ మేరకు వారిని కోర్టుకు పంపనున్నట్లు ఆయన తెలిపారు.

## 12వ వార్డులో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం



**కావలిరూరల్, జులై18 ప్రభాత వార్త :** కావలి పట్టణం 12వ వార్డులోని 101, 102, 103 బూత్‌లలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్ర మాన్ని కావలి శాసనసభ్యులు దగు మాటి వెంకటకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డులోని ఇంటింటికి వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం ప్రభుత్వం అమలు చేయబోతున్న పథకాలను వార్డు ప్రజలకు వివరించడం జరిగింది. సంక్షేమ పథకాలకు సంబం ధించిన కరపత్రాలను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి తిరివీధి ప్రసాద్, 101, 102, 103 బూత్‌ల కన్వీనర్, రాష్ట్ర లీగల్‌సెల్ ఉపాధ్యక్షులు పోట్లూరి శ్రీనివాసులు, కోఇన్‌చార్జి వల్లేటి కిరణ్‌కుమార్, వార్డు ఇన్‌చార్జి దావులూరి దేవకుమార్, మందా రంగవల్లి, యూనిట్ కన్వీనర్ ఇనగంటి అనిల్‌బాబు, గొల్లా వేణు, పరుసు సుజన, చేవూరు రఘురాం, కుసుమల వంశి, కత్తి అజయ్, మేక అభిషేక్, సంతోష్, ఎండ్లూరి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల తరలించవద్దంటూ తల్లిదండ్రుల నిరసన



**సైదాపురం, జులై 18, ప్రభాతవార్త :** తమ కాలనీలో ఉన్న పాఠశాలను తరలించవద్దంటూ పోతేగుంట గ్రామం అరుంధతీయ వాడకు చెందిన విద్యార్ధుల తల్లిదండ్రులు గ్రామంలో ఉన్న పాఠశాల ఎదుట శుక్ర వారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు పోతేగుంటకు చేరు కుని మద్దతు తెలుపుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయ కులు మందా వెంకటేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పోతేగుంట అరుంధతీయ వాడలో ప్రాథమిక పాఠశాల ఉందని, ఈ పాఠశాలలో ప్రస్తుతం 29 మంది విద్యార్థులు చదువుకుంటు న్నారని తెలిపారు. అయితే 1,2 తరగతులు మినహా 3,4,5 తరగతులు చదువుతున్న సుమారు 18 మంది విద్యార్థులను ఆ ఊర్లో ఉన్న ప్రధాన పాఠశాలకు అధికారులు వెళ్ళమంటున్నారని, ఆ పాఠశాల కాలనీ నుండి సుమారు ఒక కిలోమీటరు దూరం ఉంటుందని ఆయన తెలిపారు. పాఠశాల మార్గం మాగాణి మధ్యలో ఉండటంతో బోరు బావులు, సోలార్ లైన్లు, విషపూరితాలు ఉన్నాయని, దీంతో ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున విద్యార్థులను ఊర్లో ఉన్న పాఠశాలకు పంపించలేమని ఆయన తెలిపారు. ప్రస్తుతం దళిత వాడలో పాఠశాలను తరలిస్తే ఒప్పుకోమని ఆయన అన్నారు. పాఠశాల తరలింపుపై తల్లిదండ్రులు గాని, విద్యాకమిటీ గాని సర్పంచ్కి గాని వెళ్ళడం ఇష్టం లేదని ఆయన అన్నారు. అయితే విద్యార్థుల తల్లిదండ్రు లకు పాఠశాల తరలింపు ఇష్టమని స్థానికంగా ఉండే ఉపాధ్యాయులు తప్పుడు రిపోర్టు ఉన్నతాధికారులకు పంపించారని వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. 1 నుండి 5 వరకు ఈ ప్రాంతంలోనే పాఠశాల ఏర్పాటు చేసి ఇద్దరు టీచర్లను ఏర్పాటు చేసి పిల్లలకు పాఠాలు చెప్పే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని, పిల్లల జీవితాలతో ఆటలాడుకోవడం సరైంది కాదని ఆయన తెలిపారు. ఈ ప్రాంతం నుంచి పాఠశాల తరలిస్తే ఎమ్మార్పీఎస్ ఆందోళన చేపడతామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జాతీయ నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు పందిటి అంబేద్కర్ మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు సూరిపాక ఉదయ్మాదిగ, గంగాధర్, ఏడుకొండలు, పెంచలయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మండల పంచాయతీ కార్యదర్శుల నూతన కమిటీ ఏర్పాటు



**కోవూరు జులై 8 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని పంచాయతీలకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులు గ్రామ సచివాలయ కార్యదర్శులు శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా కోవూరు మండల పంచాయతీ కార్యదర్శుల సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంఘానికి అధ్యక్షులుగా వేగూరు పంచాయతీ కార్యదర్శి జి. వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా పడుగుపాడు-2 పంచాయతీ కార్యదర్శి ఎన్. రాజా, ప్రధాన కార్యదర్శిగా గంగ వరం పంచాయతీ కార్యదర్శి ఎస్కే నాయబ్బాషా, కోశాధికారిగా చెర్లోపాలెం పంచాయతీ కార్యదర్శి జి. కరుణకుమారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఏర్పాటైన మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎంపీడీవోను కలిసి నూతన కార్యవర్గం ఏర్పాటుపై వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసరావు, ప్రసాదరావు, హైమావతి, సలీమ్బాషా, రాజేశ్వరి, ఉన్నారు.

## ముఖ్య(మాజీ) మంత్రులు చొరవ చూపాలి



**విడవలూరు, జులై 18 ప్రభాతవార్త:** ఇటీవల నుండి వైకాపా, టిడిపి మధ్య దాడులు అనుచిత వ్యాఖ్యలు జరుగుతున్నాయని దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి చొరవ ఇలాంటి సంఘటనలు జరగకుండా అరికట్టే విధానానికి జిల్లా లో ఉన్న నాయకులతో మాట్లాడి పరిష్కారం చేయాలని పోలిరెడ్డి అశోక్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చౌకచర్ల గ్రామంలో ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నో ఏళ్ల నుండి నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి దగ్గర పరిచయాలు అలాగే ప్రసన్న కుమార్ రెడ్డి పలమార్లు తమ ఇంటికి వచ్చినట్లు తెలిపారు. అయితే వేమిరెడ్డి కుటుంబం వ్యక్తిగత విషయాలు మాట్లాడడం ప్రసన్న అన్నకు సరికాదు, అలాగే ఇంటిపై దాడి చేసి ధ్వంసం చేయడం కూడా బాలేదు. గత ప్రభుత్వంలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటిపై దాడుల కు పాల్ప డం, గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్మోహన్ రెడ్డి అప్పట్లోనే ఖండించినట్లయితే ఈరోజు నెల్లూరు జిల్లాలో ప్రసన్నకుమార్రెడ్డి పై ఇలా జరిగేది కాదని గుర్తు చేశారు. మహిళ, ఎమ్మెల్యే, అధికారంలో ఉన్నవాళ్లపై వ్యక్తిగత విషయాలు మాట్లాడడం సరైన విధానం కాదన్నారు. రాజకీయంలో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం సహజం,నోరు జారితే ఏమి జరుగుతుందో సంఘటనలు ఎన్నోఉన్నాయి. టిడిపిలోకి కొత్తగా వచ్చిన ఎమ్మెల్యే, ఎంపీ జిల్లా ప్రజలకు ఏ విధంగా పరిపాలనలో భాగంగా పనిచేస్తు న్నారో ప్రజలు గుర్తిస్తున్నారు. అలాంటి వారిపై వ్యక్తిగత విషయాలు మాట్లాడడం కోవూరు నియోజ కవర్గం నుండి మం డలం, గ్రామం, వార్డు వరకు ఈ అనుచిత వ్యాఖ్యలు, దాడులు గురించి విలేకరుల సమావేశం నిర్వహిం చడం జరుగుతుందన్నారు. ఇకనైనా ఈ రెండు సమస్యలపై విరమించుకుంటే మంచిది లేకుంటే ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, ప్రసన్నకుమార్ రెడ్డి కాళ్ల పట్టుకుని ఇంతటితో ముగింపు కొరకు వేడుకుంటామన్నారు.

## గ్రంథాలయంకు పుస్తకాలు అందజేత జాయింట్ కలెక్టర్



**కొడవలూరు, జులై 18, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఉన్న గ్రంథాలయంలో రివ్యూ సమావే శానికి గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్చార్జి అయిన జాయింట్ కలెక్టర్ కార్తీక్ హాజరయ్యారు. ఈ సంద ర్భంగా పంచా యతీల నుండి గ్రంథాలయంకు రావల సిన శిస్తు బకాయిలు చెల్లించినట్లయితే నూతన భవ నాలు, గ్రంథాలయ అభివృద్ధి చెందుతాయన్నారు. గ్రంథాల యంకు నూతన పుస్తకాలు జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా లైబ్రేరియన్ కె.రాజేశ్వరికి అం దజేయడం జరిగింది. ప్రతి పాఠకులు సద్వినియోగం చేసుకొని జ్ఞానోదయం పొందాలని తెలియజేశారు.

## నేడు విద్యుత్కు అంతరాయం

**నెల్లూరు, జులై 18, ప్రభాతవార్త -వైద్యం :** 33/11 కేవీ సరస్వతీ నగర్ సబ్ స్టేషన్లోని 11కేవీ రామ్ నగర్ ఫీడర్ నందు మరమ్మత్తుల కారణంగా రామ్నగర్, ఓల్డ్ మిలిటరీ కాలనీ, కొండయపాలెం గేట్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలియజేస్తున్నామని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.శ్రీధర్ తెలిపారు.

## నేడు విద్యుత్ పలు ప్రాంతాల్లో విద్యుత్కు అంతరాయం

**నెల్లూరు, జులై 18, ప్రభాతవార్త -వైద్యం :** 132కేవీ ఎన్వీ గార్డెన్, 33/11కేవీ రైతు బజార్, 33/11 కేవీ రేబాల వారి వీధి సబ్ స్టేషన్లలో మరమ్మత్తుల కారణంగా స్టోనహౌజ్ పేట, నవాబు పేట, ఎఫ్సీఐ కాలనీ, ఏసీ నగర్, సరస్వతి నగర్, రాయపు పాలెం, నజీర్ తోట, సౌత్ రాజుపాలెం, ఇండస్ట్రియల్ ఏరియా పరి సర ప్రాంతాలలో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలియజేస్తున్నానని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.శ్రీధర్ తెలియజేశారు.

## డెంగ్యూపై విద్యార్దులకు అవగాహన

**జలదంకి, జులై18, ప్రభాతవార్త:**



డెంగ్యూ వ్యాదిపై శుక్రవారం జలదంకి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్దులకు అవగాహన కల్పి ంచారు.డెంగ్యూ మాసోత్స వాలలో భాగంగ కావలి సబ్యూ నిట్ అధికారి నర్సయ్య ఆద్వ ర్యంలో సిబ్బంది ఈకార్యక్రమం చేపట్టా రు.డెంగ్యూ జ్వరం ఏదో మవలన వస్తుంది. లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు వంటి వాటిని గూర్చి నర్సయ్య వివరించారు.జ్వరం వచ్చినపుడు నిర్లక్ష్యం వహించరుండ రక్తపరీ క్షలు తప్పక చేయించుకోవాలని సూసించారు.లేనిచో ప్రాణాంతకంగ మారే పరిస్థితి ఏర్పడుతుందని తెలియ జేశారు.వి ద్యార్దులు చదువులతోపాటు ఇలాంటి వ్యాధులపై అవగాహన కలిగివుండి తల్లి,దండ్రులకు తెలియజేయాలని పిలుపునిచ్చారు.నీటి నిల్వలు లేకుండ చూడాలని అలాగే ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించాలని అన్నారు.వర్షాకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటు వ్యాధులకు దూరంగ వుండాలని అన్నారు.డిప్యూటి హెల్త్ ఎడ్యుకేటర్ హరిప్రసాద్ తన పాటలద్వార పిల్లలను ఉత్సా హపర చారు.కార్యక్రమంలో ఆరోగ్యకార్యకర్త కృష్ణవేణి,ఆశాకార్యకర్తలు సుజాత,మానస తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రైడే డ్రైడేను పారదర్శకంగా నిర్వహించాలి



**కోవూరు జులై 18, ప్రభాతవార్త:** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించేలా వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా సహాయ మలేరియా అధికారి నాగార్జునరావు తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అరుంధతివాడలో జరుగుతున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కునేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. నీటి ద్వారా సంక్రమించే వ్యాధులపై గ్రామస్తులకు మరింత అవగాహన కల్పించేలా ఆరోగ్య సిబ్బంది తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సర్వేను పరిశీలించి ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్లో రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్హెచ్పీ పావని, ఏఎన్ఎం సురేఖ, హెచ్ఏ సురేష్, ఎల్టీ నాగరాజు, ఆశాలు ఉన్నారు.

## బలి చక్రవర్తి అందరికీ ఆదర్శం



**కోవూరు జులై 18, ప్రభాతవార్త:** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ సత్యానంద ఆశ్రమంలో భాగవతా సప్తాహంలో భాగంగా శుక్రవారం రాక్షస రాజైన బలి చక్రవర్తికి సంబంధించిన పురాణా లపై అవధాని కోట రాజశేఖర్ భక్తులకు వివరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విష్ణుమూర్తి వామనావతారంలో ఒక బ్రహ్మచారి రూపంలో రాక్షస రాజైన బలి చక్రవర్తి దగ్గరకు వచ్చి మూడు అడుగులు దానంగా ఇవ్వమని అడుతారన్నారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న రాక్షస గురువు శుక్రాచార్యుడు ఓ బలి చక్రవర్తి నీ దగ్గరకు దానం అడగడానికి వచ్చిన వారు సాక్షాత్తు విష్ణుమూర్తి అని తెలియజేశారు. ఈ సందర్భంగా విష్ణుమూర్తి మూడు అడుగుల దానం కోరగా.. ఈ సందర్భంగా తన విశ్వరూపాన్ని చూపించి ఒక పాదంతో భూమిని , మరొక పాదంతో ఆకాశాన్ని , మూడవ పాదంతో బలి చక్రవర్తిని పాతాళానికి అణగదొక్కారన్నారు. ఈ సందర్భంగా శుక్రాచార్యుడు బలి చక్రవర్తికి మూడు అడుగులు నేల ఇవ్వద్దని చెప్పినా తనకెంత కష్టం వచ్చినా అబద్దం చెప్పనని బలి చక్రవర్తి వామనునికి దానం ఇచ్చారన్నారు. సత్యవాక్కును పాలించి విష్ణువుకు సమస్థాన్ని అర్పించిన బలి చక్రవర్తి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. భాగవతంలోని 8వ స్కందంలో ఉన్న వామనతీత గ్రంధాన్ని కడుకమనీయంగా భక్తులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీహరి తీర్థస్వామి, పురుషోత్తమ తీర్థస్వామి, శ్రీరామ తీర్థస్వామి, ఆశ్రమ కార్యదర్శి నాగేశ్వరరావులు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అవధాని కోట రాజశేఖర్ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సచివాలయాల్లో రిజిస్టర్లు తప్పక ఏర్పాటు చేయాలి



**కోవూరు జులై 18, ప్రభాతవార్త:** కోవూరు మండలంలోని అన్ని సచివాలయాల్లో రిజిస్టర్లు తప్పక ఏర్పాటు చేసేలా తగు చొరవ తీసుకోవాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఆయన మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సచివాలయంలో హాజరు రిజిస్టర్తో పాటు మూమెంట్ రిజిస్టర్ కూడా తప్పక ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి సచివాలయ ఉద్యోగి ఏ పని మీద బయటకు వెళ్తున్నారు.. ఎక్కడికి వెళ్తున్నారు.. ఏ సమయంలోవెళ్తున్నారు అనే విషయాలను తప్పక నమోదు చేయాలన్నారు. ప్రతి సచివాలయ ఉద్యోగి వారికి కేటాయించిన విధులు బాధ్యతలను సక్రమంగా నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన వేళలు పాటిస్తూ బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. గ్రామాల్లో ఎక్కడా కూడా మంచినీటి సమస్య తలెత్తకుండా సంబంధిత పంచాయతీ కార్యదర్శులు తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా సీఎల్ రిజిస్టర్ కూడా ప్రతి సచివాలయంలో తప్పక ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు ఉన్నారు.

## విశ్వనాధరావు పేట పంచాయతీలో లోవోల్టేజ్ నివారణకు చర్యలు

**బిట్రగుంట జులై 18 ప్రభాతవార్త:** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలో లో వోల్టేజ్ నివారణకు చర్యలు చేపడుతున్నట్లు ట్రాన్స్కో ఏఈ జదరాయ తెలిపారు.ఆయన ప్రభాతవార్త తో శుక్రవారం మాట్లాడుతూ ఇందుకు సంబంధించి అదనపు ట్రాన్ఫారాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.మరో నాలుగైదు రోజుల్లో ఈ ప్రక్రియ అంతా ఒక కొలిక్కి వస్తుందని పేర్కొన్నారు. విశ్వనాధరావుపేట పంచాయతీలో విద్యుత్ సరఫరా మెరుగుగా లేదనే ఫిర్యాదులు లేకుండా ఉన్నతాధికారులతో సంప్రదించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ పంచాయతీలో దెబ్బతిన్న విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయడంతో పాటు జంగిల్ క్లియరెన్స్ కూడా చేపట్టడం జరిగిందన్నారు. తాము చేపట్టే మరమ్మతులకు తాత్కాలికంగా విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని అందుకు వినియోగదారులు తమ శాఖకు సహకరించాలని కోరారు.

## అల్లూరు పోలేరమ్మకు ఆషాడం సారె



**అల్లూరు, జులై 18 ప్రభాతవార్త:** అల్లూరు గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ అమ్మవారికి ఆషాడ మాసం సారెను శుక్రవారం మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో సమర్పించారు. అమ్మవారికి ఉదయాన్నే ప్రత్యేక అభిషేకాలు పూజలును ఆలయ ప్రధాన అర్చకు లు రఘురాం శర్మ శాస్త్రోహంగా నిర్వహించారు. మొదటిసారిగా అమ్మవారికి పెద్దకాపు మేడ వెంకటేశ్వర్లు రెడ్డి ఇంటి నుండి మంగళ వాయి ద్యాలు నడుమ మహిళా భక్తులు ఊరేగింపుగా బయలుదేరి ఆషాడం సారె ను భక్తిశ్రద్ధలతో శ్రీ పోలేరమ్మ అమ్మవారి కి సమర్పించారు ఆలయం వద్ద మహిళలు గౌరీవ్రతం నిర్వహించి అమ్మవారికి పొంగళ్ళు నివేదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ మేడ రామకృష్ణారెడ్డి మేడ వంశీకులు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పశుసంవర్ధకశాఖ ఆద్వర్యంలో లేగదూడల అందాల పోటీలు

**మనుబోలు జులై 18 ప్రభాతవార్త :**



మనుబోలు మండలం చెర్లోపల్లి గ్రామంలో రైతు సేవా కేంద్రం నందు గ్రామ అధ్యక్షులు కలికి వేణుగోపాల్రెడ్డి అధ్యక్షతన పశుసంవర్ధక శాఖ ఆద్వర్యంలో శుక్రవారం పెయ్యి దూడల అందాలను పోటీలను నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో లేగ దూడల ఆరోగ్య పరిస్థితిని బట్టి ఒకటవ,రెండోవ మరియు మూడోవ బహుమతులను మరియు 42 కన్సలైషన్ బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో పాల్గోన్న రైతులకు కాల్షియం మరియు డీ వార్మింగ్ మందులను పంపిణి చేశారు. అంతే కాకుండా లేగ దూడల పోషణ మరియు యాజమాన్య పద్దతుల గురించి సిఈఒ. ఏపిఎల్ డిప రైతులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో సిఈవో డిఎల్డిఏ పి నాగమణి, ఉప సంచాలకులు నెల్లూరు డివిజన్ మనుబోలు ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ పి.గురవారెడ్డి, నీటి పారుదల ఉపాధ్యాక్షులు పొన్నూరు అశోక్ అల్లూరి సుమన్ తేజా మండల పశు వైద్య సిబ్బంది రైతులు పాల్గోన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, జులై18ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారం సాయంత్రానికి 2603 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్ధ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 27.800 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్సికి 350, ఎన్ఎఫ్సికి 375, పెన్నా డెల్టాకు 3300, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 90.937మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## మంచినీటి సమస్యగా ఉంది.. పరిశీలించండి మహాప్రభో

- ఎంపీడీవోకు వినతిపత్రం అందజేసిన ఇనమడుగు గ్రామస్తులు



**కోవూరు జులై 18, ప్రభాతవార్త:** గత వారం రోజులుగా మంచినీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని, పంచాయతీ దృష్టికి తీసుకెళ్లినా వారు సక్రమంగా స్పందించడం లేదని, అప్పుడప్పుడు నీళ్ల ఎర్రగా వస్తున్నాయంటూ ఇనమడుగు ఎద్దలరేవు సంఘం దళితవాడ గ్రామస్తులు శుక్రవారం ఎంపీడీవో శ్రీహరిరెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కొన్ని ప్రాంతాల్లో నీరు సక్రమంగా వస్తున్నా అట్ల కాలనీ, ఎద్దలరేవు సంఘం, తదితర ప్రాంతాల్లో నీరు బురదమయంతో వస్తున్నాయన్నారు. పంచాయతీలో ఈ విషయం చెప్పినా వారు ఆశించిన మేర స్పందించడం లేదని, దీంతో తమ దృష్టికి తీసుకువచ్చామని ఈ సందర్భంగా గ్రామస్తులు వాపోయారు. వెంటనే ఎంపీడీవో శ్రీహరిరెడ్డి.. పంచాయతీ కార్యదర్శి నాగరాజును పిలిపించి శనివారంలోగా ఇనమడుగు గ్రామంలో నెలకొని ఉన్న ఈ మంచినీటి సమస్యకు పరిష్కారం చూపాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇనమడుగు గ్రామస్తులు శీనయ్య, రమేష్, నారాయణ, మంగమ్మ, పెంచలమ్మ, లక్ష్మమ్మ, తదితరులు ఉన్నారు.

## వాటర్ ప్లాంట్ మూసివేశారు.. కరెంటు బిల్లు 1.95 లక్షలు కట్టలేదు



**కోవూరు జులై 18, ప్రభాతవార్త:** కోవూరు మండలం పాటూరు పంచాయతీకి సంబంధించి గత నాలుగేళ్ల పైగా సర్పంచ్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ నడుస్తుందని, ప్రస్తుతం కరెంటు బిల్లు 1.95 లక్షలు కట్టాల్సి ఉండగా ప్లాంట్ మూసివేశారంటూ పాటూరు గ్రామానికి చెందిన ప్రజలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత , నీటి సంఘం అధ్యక్షుడు ఆదాల శివారెడ్డి ఆధ్వ ర్యంలో శుక్రవారం ఎంపీడీవో శ్రీహరిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగేళ్లకు పైగా సర్పంచ్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ నడిచిందని, ప్రస్తుతం కరెంటు బిల్లు కట్టకుండా మూసివేయడంలో ఆంతర్యం ఏమిటని ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే కరెంటు బిల్లును సర్పంచ్ ద్వారా కట్టించి తిరిగి వాటర్ ప్లాంట్ ద్వారా మంచినీరు ప్రజలకు అందించేలా అధికారులు చొరవ తీసుక ోవాలన్నారు. ఇందుకు ఎంపీడీవో స్పందిస్తూ వెంటనే దీనిపై ఈవోపీఆర్డీని విచారణ అధికారిగా వేస్తున్నానని, దీనిని పరిశీలించి అనంతరం తగు చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఈ కార్య క్రమంలో పార్టీ నాయకులు మధుసూదన్రెడ్డి, ఆదర్శ్, తదితరులు ఉన్నారు.

## హెల్పింగ్ హార్ట్స్ అసోసియేషన్ ఆర్థికసాయం



**అనంతసాగరం, జులై18, ప్రభాతవార్త:** మండ లంలోని పడమటి కంభంపాడు గ్రామానికి చెందిన ముస్లిం కుటుంబం పెద్ద షేక్ ఖాజావలికి ఇటీవల హార్ట్ ఎటాక్ రావడంతో హార్ట్ ఆపరేషన్ చేయిం చుకు న్నారు. వారి ఆర్థికపరిస్థితిని దృష్టిలో ఉం చుకొని హెల్పింగ్ హార్ట్స్ అసోసియేషన్ అధ్యక్షు డఉ ఆర్.వెంకటరమణారెడ్డి టీమ్ తరపున హార్ట్ మెడిసిన్ కొనుగోలు కోసం 15వేల రూపాయల ఆర్థికసహాయం అందజేశారు. ఆరోగ్యపరిస్థితిని టీం సభ్యులు తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్స్ టీమ్ సభ్యులు రొండా శ్రీనివాసులురెడ్డి, బొమిళ్ళ మురళి, 108 నర్సింహారెడ్డి, శింగనమల మల్లికార్జున రెడ్డి, షేక్ గౌస్ పోస్టర్, దాసరి విజయ్, పచ్చకట్ల పెంచలయ్య, పటాన్మహబూబ్బాషా లు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు బిజెపి ముందస్తు సన్నాహక సమావేశం



**కావలిరూరల్, జులై 18 ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ కావలి పట్టణశాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు మందా కిరణ్కుమార్ అధ్యక్షతన శుక్రవారం పార్టీ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికలకు ముందస్తు సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్వరలో జరగబోయే కావలి మున్సిపాలిటి ఎన్నికల గురించి చర్చిండం జరిగింది. మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ విజయం సాధించేందుకు అనుసరించాల్సిన వ్యూహాల గురించి చర్చిండం జరిగింది. ఈ నెల 27వ తేదీన జరిగే మన్కీబాత్ కార్యక్రమాన్ని పట్టణంలోని అన్ని బూత్స్థాయిల్లో వీక్షించేందుకు ఏర్పాట్లను గురించి చర్చించడం జరిగింది. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి చేయాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు గుండ్లపల్లి భరత్కుమార్యాదవ్, జిల్లా టెలికాం అడ్వైజరి కమిటి సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం, అసెంబ్లీ కన్వీనర్ సివిసి సత్యం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వింతా రంగారెడ్డి, జియస్టి మండల సభ్యులు అమరా వెంకటసుబ్బారావు, ఎస్సీమోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధానకార్యదర్శి కూరాకుల సవీంద్ర, పట్టణ ఉపాధ్యక్షులు గుడిపల్లి ప్రసన్నకుమార్, కోడూరు మురళికృష్ణ, సుందరశెట్టి సుజ్జి, తిరుపతిస్వామి, మట్టా మల్లికార్జున, ముంగమూరు వెంకటరెడ్డి, వాయిగండ్ల వెంకటసుధీర్, వల్లపు తిరుపతయ్య, ఎం.కృష్ణ, దేవాండ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మురికి తొలగించండి త్రాగునీరు అందించండి హరి ప్రసాద్



**కొడవలూరు, జులై 18, ప్రభాతవార్త :** మండలంలోని నార్త్ రాజుపాలెం పంచాయతీ చంద్రబాబు నాయుడు కాలనీలో సైడ్ కాలువల్లో పూడిక తీయకపోవడంతో దుర్వాసన వెదజల్లుతుందని 12వార్డ్ నెంబర్ జాలాది హరి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సైడ్ కాలువలలో పూడిక తొలగించ కపోవడం వలన దోమలు విపరీతంగా పెరిగి ప్రజలను అనా రోగ్యలకు గురవుతున్నారు. పూడిక తీసి బ్లీచింగ్, దోమల నివార ణకు స్ప్రే చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. త్రాగునీటి కోసం వార్డు ప్రజలు అనేక బాధలు పడుతున్నారని ఆరోపించారు. ఇకనైనా వార్డు పారిశుధ్యం పై పంచా యతీ అధికారులు చొరవ చూపాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి వివరణ సైడ్ కాలువలో పూడిక తొలగింపు విషయంపై పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ను (ప్రభాతవార్త) శుక్రవారం ఫోన్ లైన్ ద్వారా వివరణ కోరగా పారిశుధ్యం, తాగునీటి సమస్యపై పరిష్కారం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## పొగాకు బోర్డును సందర్శించిన పొగాకుబోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్



**మర్రిపాడు, జులై18, ప్రభాతవార్త:** పొగాకుబోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.విశ్వశ్రీ డిసిపల్లి పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించారు. ఈసందర్భంగా పొగాకు వేలం ప్రక్రియను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని పొగాకు గ్రేడ్లకు మంచి ధరలకు కొనుగోలు చేయాలన్నారు. ఈసందర్భంగా రైతులతో సమావేశం నిర్వహిం చారు. వారి సమస్యలనఉ తెలుసుకున్నారు. రైతు సంఘ నాయకులు, రైతులు మాట్లాడుతూ అధిక పొగాకు పంటకు ఎటువంటి అపరాధరుసుము లేకుంఆ అనుమతివ్వాలని , ఎరువులు సరైన సమయంలో అందజేయాలని, పొగాకు పంటకి ఇన్సూరెన్స్ వచ్చేలా చేయాలన్నారు. స్పందించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విశ్వశ్రీ మాట్లాడుతూ వీలైనంత త్వరగా అధికంగా పండించిన పొగాకు అమ్మకాలకు సంబంధించి అనుమతి వస్తుందని, నాయకులతో మాట్లాడి ఎరువుల సరఫరాకు సంబంధించి సరైన నిర్ణయం తీసుకుంటారన్నారు.రైతులకు 2025-26 పంట కాలానికి సంబంధించి పొగాకు బోర్డు నిర్ణయించిన పరిమితికి లోబడి పొగాకు పంట వేయాలని ఇచ్చిన పరిమాణం మేరకే పొగాకు పంటను పండించాలని, అధిక ధరలకు బ్యారన్ కౌలు, భూమిని కౌలుకు తీసుకోవద్దని వీలౌనంత వరకు రైతులు ఖర్చులు తగ్గించుకోవాలని , అధిక పొగాకు పంట పండించడం వలన డిమాండ్ తగినగ సరైన ధరలు రాకపోవచ్చన్నారు. ఈకార్యక్రమంలో ఆక్షన్ మేనేజర్ కె.వి.రామాంజనేయులు, ఒంగోలు రీజనల్ మేనేజర్ ఎస్.రామారావు, పొగాకు బోర్డు సూపరెంటెంట్ జి.రాజశేఖర్, పొగాకుబోర్డు సిబ్బంది, కంపెనీ ప్రతినిధులు , రైతు సంఘం నాయకులు గాలి నరసపనాయుడు, ఆరికట్ల జనార్ధన్ నాయుడు , రైతులు పాల్గొన్నారు.

## అర్చకుడి మృతికి నివాళులర్పించిన మాజీ చైర్మన్ పుట్టా



**బుచ్చి జులై 18 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానంలో వంశపారం పర్య అర్చకుడుగా పనిచేస్తున్న బండారు బాల సుబ్రమణ్యం గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు బాల సుబ్రమణ్యం స్వామి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అలాగే జొన్నవాడ ఆలయ ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి అర్చకులు సిబ్బంది బాల సుబ్రమణ్యం పార్థివ దేహం వద్ద నివాళులర్పించారు. అర్చకులు, ఆలయ సిబ్బంది, బంధువుల సమక్షంలో ఊరేగింపుగా తీసుకొని వెళ్ళి కుటుంబసభ్యులు ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. దేవస్థాన వంశపారంపర్య అర్చకుడు కావడంతో ఆలయ మర్యాదలతో నివాళులర్పించారు. ఆయనికి ఆలయం ద్వారా అందాల్సిన అన్ని సహకా రాలు అందిస్తామని ఈ వో ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి పేర్కున్నారు.

## ప్రసన్నను పరామర్శించిన వింజమూరు వెంకటేశ్వర్లు



**బుచ్చి జులై 18 ప్రభాతవార్త :** మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వింజమూరు వెంకటేశ్వర్లు పరామర్శి ంచారు. ఇటీవల మాజీ మంత్రి నల్లప రెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపైన జరి గిన దాడి విషయం తెలుసుకున్న వెంక టేశ్వర్లు ఆయన ఇంటికి వెళ్ళి ఘటనా స్థలాన్ని మొత్తం చూసి తీవ్ర దిగ్భ్రాంతికి గురైయ్యారు. ప్రసన్నకుమార్‌రెడ్డితోపాటు వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నా రాజకీయ చరిత్రలో ఇటువంటి దాడి చూడలేదని వెంకటేశ్వర్లు వ్యాఖ్యా నించారు. అన్నారు. మాజీ శాసనసభ్యుల ఇంటిపైన దాడి చేసి ఇంట్లో వస్తువులన్ని దాడి చేయడం దారుణమని ఖండించారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట బుచ్చి నగర్ వైసిపి అద్యక్షులు షేక్. షాహుల్. జొన్నవాడ దేవస్థానం చైర్మన్ మావూలూరు శ్రీనివాసులురెడ్డి తదితరులున్నారు.

## నెల్లూరు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మనుబోలు శ్రీధర్‌రెడ్డి



**నెల్లూరు అగ్రికల్చర్, జులై 18, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పదవులను ఒక్కొక్కటిగా భర్తీ చేసుకుంటూ వస్తున్న క్రమంలో తాజాగా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌ల ఎంపికపై దృష్టి సారించింది. రాష్ట్ర వ్యాప్తంగా 66 మంది వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌లను ప్రకటించింది. ఇందులో నెల్లూరు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మనుబోలు శ్రీధర్‌రెడ్డిని ఎంపిక చేశారు. గురువారం ఈ ప్రకటన వెలువడింది. మనుబోలు శ్రీధర్‌రెడ్డి ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి అనుచరుడుగా కొనసాగుతున్నారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలను నమ్ముకొని ఆయన రాజకీయాల్లో ముందుకు సాగారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అధి కార పార్టీకి దూరంగా జరిగి 16 నెలలు అధికారానికి దూరంగా కొనసాగిన నేపథ్యంలో మనుబోలు శ్రీధర్‌రెడ్డి వారి సోదరుడు మనుబోలు రామ్మోహన్‌రెడ్డిలు, కోటంరెడ్డిని మాత్రం వదల్లేదు. ఎన్నిక బెదిరింపులు వచ్చినా పెద్ద చెరుకూరు గ్రామంలో నిలబడి సార్వత్రిక ఎన్నికల్లో కోటంరెడ్డి గెలుపు కోసం కష్టపడి పని చేశారు. ఆ ఎన్నికల్లో తామేమిటో నిరూపించుకున్నారు. కష్టపడే కార్యకర్తలు, నాయకుల కోసం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఎప్పుడూ అండగా ఉంటారని మనుబోలు శ్రీధర్‌రెడ్డి ఎంపికతో రుజువైంది. గత పది రోజుల క్రితం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మనుబోలు శ్రీధర్‌రెడ్డి ఎంపిక ఖరారు అయినట్లు ప్రభాతవార్తలో ప్రకటించిన నేపధ్యంలో అది రుజువైంది. త్వరలోనే భారీ హంగు ఆర్భాటాలతో మనుబోలు శ్రీధర్‌రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమం నెల్లూరు నగరంలో నిర్వహిం చబోతున్నారు.

## కార్డుదారులకు సకాలంలో సరుకులు అందాలి



**కోవూరు జులై 8 ప్రభాతవార్త : కోవూరు** మండలంలోని అన్ని గ్రామాల్లో కార్డుదారులకు సకాలంలో సరుకులు అందించేలా డీలర్లు దృష్టి పెట్టాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన డీలర్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలాఖరులోగా 60 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ఇంటి దగ్గరే రేషన్ పంపిణీ చేపట్టాలన్నారు. ప్రతి నెల 1వ తేది నుంచి 15వ తేది లోగా కార్డుదారులందరికీ ప్రభుత్వం నిర్దేశించిన వేళల్లో రేషన్ పంపిణీ చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఎక్కడా కూఆ కార్డుదారులను ఇబ్బంది పెట్టకుండా సరుకులు అందించాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించే డీలర్లపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ బాలకోటమ్మ, జిల్లా రేషన్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి, మండలంలోని అన్ని గ్రామాల డీలర్లు ఉన్నారు.

## పోలింగ్ బూత్‌లో సమస్యలు ఉంటే సమావేశం దృష్టికి తీసుకురావాలి



**కోవూరు జులై 8 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండిన వారు ఓటర్లుగా నమోదు చేసుకోకపోతే అటువంటి వారిని గుర్తించి వారిని ఓటర్లుగా నమోదు చేసేలా తగు చొరవ తీసుకోవాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం కోవూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే ఇంట్లో ఉండే భార్యాభర్తలు వేరువేరు వార్డుల్లో ఓటర్లుగా నమోదై ఉన్నారని, అటువంటి వారిని గుర్తించి వారిని ఒకే వార్డులో ఓటరుగా చేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. 1200 దాటిన ప్రతి పోలింగ్ బూత్‌కు మరో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు ఇచ్చిందన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఎక్కడైనా పోలింగ్ కేంద్రాలు మరమ్మతుల్లో ఉంటే అటువంటి వాటి వివరాలను వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అదేవిధంగా ఓటర్ల లిస్టులను అన్ని రాజకీయ పార్టీ నాయకులు పరిశీలించి అందులో ఏమైనా తప్పు ఒప్పులు ఉన్నా సమస్యలు ఉన్నా సమావేశం దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చి తహసీల్దార్ ఏ. వెంకటేశ్వర్లు, కొడవలూరు తహసీల్దార్ స్ఫూర్తిరెడ్డి, కోవూరు ఎలక్షన్ డిప్యూటీ తహసీ ల్దార్ సురేష్, సీనియర్ అసిస్టెంట్ రమణయ్య, వివిధ పార్టీ రాజకీయ నాయకులు ఉన్నారు.

## 6వరోజు కొనసాగిన మునిసిపల్ సిబ్బంది సమ్మె.



**నెల్లూరు కార్పొరేషన్, జులై 18 ప్రభాతవార్త:** మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది, కార్మికులకు జీతాలు పెంచాలని ఆరురోజుల నుంచి సమ్మె నిర్వహిస్తున్నారు. పారిశుద్ధ కార్మికులు సమ్మె మూడో రోజుకు చేరింది రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని వయోపరిమితిని 62 సంవత్స రాలు పెంచాలని వారి వారసులకు వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని 9వ డివిజన్లో టెండర్లు రద్దు చేయాలని మా పనిని కాంట్రాక్టులకు ఇవ్వవద్దని సంక్షేమ పథకాలు అమలు చేయాలని నెల్లూరు రూరల్ ప్రాంతంలోని ఆర్టీసీ బస్టాండ్ నుంచి కెవిఆర్ పెట్రోల్ బంకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి రూరల్ ఎమ్మెల్యే గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది

## పీ-4 గ్రామసభలు పారదర్శకంగా నిర్వహించాలి



**కోవూరు జులై8 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లోపీ -4 సంబంధించిన గ్రామసభలను పారదర్శకంగా నిర్వహించేలా పంచా యతీ కార్యదర్శులు తగు చొరవ తీసుకో వాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు , గ్రామ సచివాలయ ఉద్యోగులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో సదుద్దేశంతో ఈ పీ-4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పీ-4కు అర్హత కలిగిన కుటుంబాలను పారదర్శకంగా ఎంపిక చేయాలన్నారు. ఈ విషయంలో పంచాయతీ కార్యదనరుక్శలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డీ శ్రీనివాసులు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.






## అక్రమార్కులకు ఉపాధి హామీ..

### - మస్టర్ల మాయాజాలంతో నిధులు స్వాహా



**సైదాపురం, జులై 18, ప్రభాతవార్త :** పేదల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉ పాధి హామీ పథకం అక్రమార్కుల పాలిట వరంగా మారుతుంది. క్షేత్ర స్థాయిలో పని చేసే సహాయ కుల నుంచి మండల స్థాయి అధి కారులు వరకు అందినకాడికి దోచు కుంటున్నారు. సైదాపురం మం డలంలో 2025-2026 ఆర్థిక సంవత్సరానికి గాను మండలంలో ఉన్న 31పంచాయతీలకు సంబ ధించి 29 పంచాయతీల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పంట కాలువలు, వరవ కాలువలు, చెరువు పనులు, పశువుల నీటి కుంట, ఇంకుడు గుంతలు, ఎరువులు గుంతలు, మెటల్ రోడ్డు పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. అయితే కొంత మంది ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది మండల స్థాయి అధికారులతో ఆయా గ్రామాల్లోని స్థానిక నాయకులతో కుమ్మక్కై మస్టర్లలో మాయాజాలం చేసి భారీగా ఉపాధి హామీ నిధులు స్వాహా చేస్తున్నట్లు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దోచుకున్న వారికి దోచుకున్నంత అనే విధంగా కూలీలతో ఒప్పందాలు కుదుర్చుకుని జాబ్ కార్డు కలిగి పనికి రాని వారికి హాజరు వేసి వచ్చిన వేతనంతో సగం కూలీలకు, సగం అధికారులకు నిధులు ఇచ్చేందుకు ఒప్పందాలు కుదుర్చుకుంటున్నట్లు బహిరంగంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానికంగా ఉండే అధికార పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు వీరిని ఇబ్బంది పెట్టకుండా ఉండేందుకు వారి కుటుంబ సభ్యులకు కూడా బోగస్ మస్టర్లు వేస్తున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా గ్రామాల్లో నివాసం లేకుండా ఇక్కడే ఆధార్ కార్డు, జాబ్ కార్డు ఉన్న వారిని, కళాశాల విద్యార్థులను సిబ్బంది గుర్తించి వారు కూడా పనులకు రాకున్నా వచ్చినట్లు హాజరు వేస్తున్నారు. దీంతో ఉపాధి నిధులు భారీగా పక్క దారి పడుతున్నాయి. ఈ పథకం అమలులో ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో క్రింది స్థాయి అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది బోగస్ కూలీలకు మస్టర్లు వేసి భారీగా నగదు దోచుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఈ పథకం పూర్తిగా రాజకీయ నాయకుల కనుసన్నల్లో జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో 16వ సామాజిక తనిఖీల్లో వివిధ రాష్ట్రాల్లో ఉన్న వారి పేర్లతో హాజర్లు వేసి భారీ యంత్రాలతో ఉపాధి పనులు చేపట్టి సుమారు రూ.59 లక్షలు మింగేసిన సంఘటన నెలకొంది. అదే తరహాలో ప్రస్తుతం ఉపాధి నిధులు మింగేస్తున్నారనే ప్రచారం మండలంలో భాగా జరుగుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

## ఆయుర్వేద హాస్పటల్‌కు నూతన భవనం మంజూరుకు హామి



**మనుబోలు జులై 18 ప్రభాతవార్త :** మండలంలోని మ డమనూరు గ్రామంలో బాగా దెబ్బతిని పోయి శిధిలావస్థకు చేరుకున్న ఆయుర్వేద హాస్పటల్‌కు నూతన భవనాన్ని నిర్మించాలని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డిని గ్రామస్తులు, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులు జగదీశ్వరీ కోరారు. సుపరిపా లనలో తొలి అడుగు కార్యక్రమానికి ఎమ్మెల్యే గ్రామానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె గ్రామస్తులతో కలిసి సోమిరెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. 40 సంవ త్సరాల క్రితం నిర్మించిన భవనం కావడంతో పూర్తిగా శిధిలావస్థకు చేరుకుందని వారు తెలిపారు. ఈ హాస్పటల్‌లో పనిచేయాలంటే భయంగా ఉందని అన్నారు. నూతన భవనాన్ని నిర్మించాలని కోరారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి స్పందించి ఉన్నతాధికారులతో మాట్లాడి భవనాన్ని మంజూరు చేయించి నిర్మిస్తామని హామి ఇచ్చారు.

## మద్యహ్నా బోజనం ఏర్పాట్లు పరిశీలించిన గుత్తా



**బుచ్చి జులై 18 ప్రభావార్త :** బుచ్చిరెడ్డిపాళెంలోని డిఎల్ఎన్ఆర్ హైస్కూల్‌లో మద్యహ్నా బోజనం నిర్వహణను టిడిపి నగర అద్యక్ష ులు గుత్తా శ్రీనివాసులు ఎంఇఒ దిలీప్‌కుమార్, టిడిపి నాయకు లతో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా గుత్తా శ్రీనివాసులు మాట్లాడుతు కోవూరు శాసనస భ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశానుసారం మద్యహ్నా బోజనం నిర్వహణ పరిశీలించినట్లు తెలిపారు. పిల్లలకు సక్రమంగా మెను పెడుతున్నారా లేదా అని ఆయన విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి బోజనం రుచి చూశారు. మద్యహ్నా బోజనం నిర్వాహకులకు ఆయన పలు సూచనలు ఇచ్చారు. పిల్లలకు పెట్టే బోజనం నాణ్యంగా పెట్టాలని అన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ టిడిపినాయకులు ఎంవి శేషయ్య, వార్డు ఇంచార్జి దశరధ్‌కుమార్, తెలుగుయువత కిషోర్ పాల్గొన్నారు.

## శ్రీకోదండరామస్వామికి మండలం పూజలు



**వింజమూరు, జులై 18, ప్రభాతవార్త :** పంచాయతీ పరిధిలోని జీబీకేఆర్ఎస్‌టీ కాలనీలో శ్రీకోదండ రామస్వామి ఆలయ ంలో విగ్రహ ప్రతిష్ట జరిగి 40 రోజులు అయిన సందర్భంగా శుక్రవారం మండలం పూజలను వైభవంగా నిర్వహించారు. ఆల య అర్చకులు నవీన్ స్వామి ఆధ్వర్య ంలో ఉదయాన్నే గణపతి పూజ పుణ్యాహ వచ నం కలశపూజ గణపతి పూజ, హోమము ఆదిత్యాది నవగ్రహ హోమము జరిగింది. స్వామివారికి పంచా మృతాభిషేకం, పసుపు కుంకుమ గంధంలో అభిషేకము తులసి ఆకులు సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. తదుపరి అష్టోత్తర కార్యక్రమం జరిపించారు. అనంతరం తీర్థ ప్రసాదం పంపిణీ చేశారు. మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు కాలనీ వాసు లు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిను ఎన్నికలలో గెలుపుకు కృషి చేయాల ని జూపల్లి కోరారు. కాకర్ల వేమిరెడ్డి ఎన్నికలలో విజయం సాధించిన అనంతరం ఆలయాన్ని తమ సొంత నిధులతో మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు నిర్మించారు. కాలనీ వాసులకు మాట ఇచ్చారు. ఆ మాట మేరకు ఆలయాన్ని తమ సొంత నిధులతో నిర్మించి ఆ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన జరిపిం చారు. ప్రతిష్ఠాపన జరిగి 40 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం ఈ కార్యక్రమాలను జూపల్లి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జూపల్లి రాజారావు మాట్లాడుతూ కాలనీ వాసులు ఎంతో భక్తితో పూజలు చేస్తూ ఉంటారని ఇటీవల కాలంలో మతం మార్పిడి జరుగుతున్న నేపధ్యంలో కాలనీ వాసుల కోరిక మేరకు ఈ ఆలయమును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం కాలనీ వాసులు జూపల్లికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు జనార్ధనస్వామి, ఆదిశేషయ్య స్వామి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలో ఉన్న కొండపోరంబోకు భూములు పరిశీలన



**సైదాపురం, జులై 18, ప్రభాతవార్త :** సైదాపురంలోని గద్దలకొండ ప్రాంతంలో మొలకలపూండ్ల రెవెన్యూకు సంబంధించిన సర్వే నెంబరు 793లో ఆక్రమణలో ఉన్న కొండపోరంబోకు భూములను రెవెన్యూ, ఫారెస్టు, ఉద్యానశాఖ అధికారులు శుక్రవారం సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ భూముల్లో ఎటువంటి అనుమతులు లేకుండా అనధికారికంగా వేసిన నిమ్మ, జామాయిల్ పంటలను తనిఖీ చేసి వాటి యొక్క వివరాలను ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వడం జరుగుతుందని తహాశీల్దార్ ఎం.సుభద్ర తెలిపారు. ఈ తనిఖీల్లో ఉద్యానశాఖ మండల అధికారి ఆనంద్, ఆర్ఐ ప్రదీప్ కుమార్, బీట్ ఆఫీసర్ రవిశేఖర్, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలతో ఉద్యోగుల గ్రీవెన్స్ డే




**-ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలి - జాయింట్ కలెక్టర్ కార్తీక్ - ఉద్యోగ గ్రీవెన్స్‌కు 124 అర్జీలు**

**నెల్లూరు కలెక్టరేట్, జులై 18, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి నెల మూడో శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తామని జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో తొలిసారిగా నిర్వహించిన గ్రీవెన్స్ డే లో జాయింట్ కలెక్టర్ కె కార్తీక్, డిఆర్ఓ హుస్సేన్ సాహెబ్ పాల్గొని ఉద్యోగుల నుంచి అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ, సచివాలయాలు, ఇరిగేషన్, పంచాయతీరాజ్ మొదలైన శాఖలకు చెందిన ఉద్యోగులు తమ సమస్యలపై వినతి పత్రాలు అందించారు. ప్రధానంగా బదిలీలకు సంబంధించి ఎక్కువగా వినతులు వచ్చాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ ప్రతినెల మూడో శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ఉద్యోగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రీవెన్స్ డే లో ఉద్యోగులు అందించిన అర్జీలపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సత్వరమే చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రీవెన్స్ డే కార్యక్రమానికి పలు సమస్యలపై సుమారు 124 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అంబులెన్స్‌లో ఉద్యోగి ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ కళ్యాణ్ తమకు వాలంటరీ రిటైర్మెంట్ ఇవ్వాలని తమ ఆరోగ్యం బాగాలేక సంవత్సరాల నుంచి ఇబ్బంది పడుతున్నారని ఉద్యోగ గ్రీవెన్స్‌లో జెసికి వినతి పత్రం అందించారు.

**- సంక్షేమ మరియు విద్య సహాయకుల బదిలీలో అవకతవకులు**

డిపార్ట్మెంట్ వారు చేసిన తప్పిదాల వలన మెజారిటీ ఉద్యోగులకు అన్యాయం జరిగిందని ముఖ్యంగా డిజేబుల్ ఉద్యోగుల తమ సదరం సర్టిఫికెట్ కలిగి ఉన్నప్పటికీ 80 కిలోమీటర్లు దాటించడం జరిగిందని, హౌసింగ్ ప్రక్రియ జరగకుండానే ఎస్టారస్థంగా బదిలీ అడ్రస్ ఇవ్వడం ఏందని రిక్వెస్ట్ ట్రాన్స్ఫర్లను పూర్తిగా విస్మరించారని రాష్ట్ర నాయకురాలు రాజ్యలక్ష్మి గుజ్జుల ఉద్యోగుల గ్రీవెన్స్‌లో మొరపెట్టుకున్నారు.

## వర్షంలో కూడా కమిషనర్ నందన్ సమస్యలపై ముందస్తు చర్యలకు ఆదేశం



**నెల్లూరు కార్పొరేషన్, జులై 18 ప్రభాతవార్త:** వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో నగర వ్యాప్తంగా పారిశుద్ధ్య నిర్వహణ ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని, రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని కమిషనర్ వై.ఓ నందన్ తెలిపారు. జోరు వర్షంలో కూడా పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక కె.వి.ఆర్ పెట్రోల్ స్టేషన్ కూడలి సమీపంలోని వీధుల్లో కమిషనర్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని ప్రధాన రోడ్లను క్రమంతప్పకుండా శుభ్రం చేయాలని, అన్ని డివిజనుల్లో ఇండ్ల చుట్టూ, ప్రాంగణాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకునే విధంగా గృహాల యజమానులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఖాళీ స్థలాల యజమానులను గుర్తించి వారి ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా హెచ్చరిక బోర్డులతో సూచనలు ఇవ్వాలని వెల్లడించారు. వర్షపు నీరు ప్రవహించేందుకు వీలుగా అన్ని డ్రైను కాలువల్లో పూడికతీత, మురుగు తొలగింపు పనులను ప్రతిరోజూ చేపట్టాలని ఆదేశించారు. దోమల ఎదుగుదలకు దోహదపడే మంచినీటి సరఫరాలో లీకేజీ ప్రాంతాలు, వాడి పడేసిన టైర్లలో నిల్వ ఉండే నీరు, బహిరంగ ప్రదేశాల్లో డంప్ చేసిన ఖాళీ కొబ్బరి బోండాలలో నిల్వ ఉండే వర్షపు నీరు, పూల కుండీలు, వాడకంలో లేని నీటి తొట్లు, బావులపై ప్రజలందరికీ చైతన్యం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ శానిటేషన్ విభాగం సూపర్ వైజర్లు, ఇన్స్పెక్టర్ లు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపిన తటవర్తి



**కావలిరూరల్, జులై18 ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్ర సాధకులు అమరజీవి పొట్టి శ్రీరాములుకు రాజధాని అమరావతిలో సముచిత గౌరవం కల్పిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం మంచి నిర్ణయాన్ని తీసుకున్న సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ డైరక్టర్ తటవర్తి వాసు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ సందర్భంగా తటవర్తి వాసు శుక్రవారం మాట్లాడారు. సిఆర్‌డిఎ పరిధిలో అమరజీవి పొట్టి శ్రీరాములు పేరిట 6.8 ఎకరాల స్థలాన్ని కేటయించి అందులో స్మారక భవనంతోపాటు ఆరుతరాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచేలా తీర్చిదిద్దాలని నిర్ణయించి సంబంధిత పత్రాలను మంత్రి పొంగూరు నారాయణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ ధూండి రాకేష్‌కు అందచేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ నిర్ణయంతో ఆర్యవైశ్యుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో సిఎం చంద్రబాబునాయుడు, కావలి నియోజకవర్గంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డిలు ఎంతో అండగా ఉంటూ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రత్యేక విలువనిస్తూ తమ సంక్షేమానికి ఎంతగానో కృషిచేస్తున్నారని తెలియచేశారు. ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారిని జయంతిని అధికారికంగా నిర్వహించడం శుభపరిణామమని తెలియచేశారు. త్యాగమూర్తి శ్రీపొట్టి శ్రీరాములు జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తమపై మాతృప్రేమ చూపుతూ తమ పురోభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్ని వర్గాలను అదేదృష్టితో ఆదరిస్తున్నారని తెలిపారు. కృతజ్ఞతగా భవిష్యత్తులో ఆర్యవైశ్య సమాజం వారివెంట ఉండి అన్ని విధాలా బాసటగా ఉంటామని తెలియచేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, మంత్రి నారా లోకేష్‌బాబుకు, ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డికి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ దూండి రాజేష్‌కు ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నామన్నారు.